**విలేకరులు కావలెను**

మనవార్త దినపత్రిక లో
పనిచేయుటకు విలేకరులు కావలెను

తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను

Cell: 9247819181
8309605189

TITLE Code TEL TEL12230

# మన వార్త

ప్రజాగళానికి అక్షర రూపం

MANA VAARTHA



హైదరాబాద్,కరీంనగర్,పెద్దపల్లి,రాజన్న సిరిసిల్ల,వరంగల్,జగిత్యాల సోమవారం 16 డిసెంబర్ 2024 పేజీలు : 3 వెల : 5.00

# సీఎం ఆదేశాలు..

## ఓల్డ్ సిటీ మెట్రో విస్తరణ పనులు స్పీడప్




ఓల్డ్ సిటీలో మెట్రో రైలు విస్తరణ కోసం భూసేకరణ పనులు స్పీడప్ అయ్యాయి. త్వరగా మెట్రో రైల్ ను పట్టాలు ఎక్కించేందుకు అధికారులు స్థల సేకరణ చేస్తున్నారు.సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు దాదాపు ఏడున్నర కిలోమీటర్ల నిడివి గల ఎంజిబిఎస్ నుంచి చంద్రాయణ గుట్ట మార్గంలో భూసేకరణ పనులు చేపడుతున్నారు అధికారులు. ఇప్పటికే గుర్తించిన 1 వెయ్యి 100 ప్రభావిత ఆస్తుల సేకరణ కొనసాగుతోంది.ఈ ప్రభావిత ఆస్తుల్లో ఇప్పటికే 900 ఆస్తులకు సంబంధించిన రిక్విజిషన్ ని జిల్లా కలెక్టర్ కి సమర్పించామన్నారు హైదరాబాద్ ఎయిర్ పోర్ట్ మెట్రో లిమిటెడ్ ఎండీ ఎన్ వి ఎస్ రెడ్డి. 800 ఆస్తులకు సంబంధించిన ప్రిలిమినరీ నోటిఫికేషన్ ను దఫదఫాలుగా కలెక్టర్ జారీ చేసారన్నారు. నోటిఫై చేసిన ఆస్తులలో 400 ఆస్తులకు ప్రిలిమినరీ డిక్లరేషన్ ను కలెక్టర్ జారీ చేశారన్నారు ఎన్ వి ఎస్ రెడ్డి. 200 ప్రభావిత ఆస్తుల పరిహారానికి సంబంధించిన అవార్డులను ఈ నెలాఖరులోగా ప్రకటించడం పూర్తవుతుందన్నారు. తర్వాత వెంటనే వాటికి పరిహారం చెల్లించి, వాటిని కూల్చే పనులు ప్రారంభం అవుతాయన్నారు ఎన్ వి ఎస్ రెడ్డి. ఈ మార్గంలో ఉన్న వివిధ నిర్మాణాలు, ప్రభావిత ఆస్తుల యాజమానులతో సానులంగా చర్చిస్తున్నామన్నారు. భూసేకరణ చట్టం ప్రకారం స్థలం సేకరించి రోడ్డు విస్తరణ పనులు చేపడుతున్నామన్నారు ఎన్ వి ఎస్ రెడ్డి.

## జర్నలిస్ట్ రంజిత్‌కు మోహన్‌బాబు పరామర్శ

# మీడియాకు క్షమాపణలు




జర్నలిస్ట్ రంజిత్‌కు సీనీ నటుడు మోహన్ బాబు క్షమాపణలు చెప్పారు. యశోద ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న రంజిత్‌ని కలిసి పరామర్శించాడు. ఆయన త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.అనంతరం ఆయన కుటుంబ సభ్యులను కలిసి.. తన వల్లే తప్పిదం జరిగిందని, ఉద్దేశపూర్వకంగా రంజిత్‌ని కొట్టలేదని చెప్పారు. గాయం బాధ ఏంటో తనకు తెలుసని, రంజిత్ త్వరగా కోలుకోవాలని కోరుకున్నాడు. తనపై దాడి జరిగితే.. జర్నలిస్టు సమాజం మొత్తం అండగా నిలిచిందని, ఆ క్షమాపణలు మీడియాకే చెప్పాలని రంజిత్ కోరడంతో మోహన్ బాబు మీడియాకు బహిరంగ క్షమాపణలు చెప్పాడు. మోహన్ బాబుతో పాటు మంచు మిష్ణు కూడా ఆస్పత్రికి వెళ్లి రంజిత్‌ను పరామర్శించాడు.కాగా, ఇటీవల మంచు ఫ్యామిలీలో గొడవ జరిగిన విషయం తెలిసిందే. తనపై దాడి చేశారంటూ మంచు మనోజ్ కేసు పెట్టడంతో ఈ గొడవ మరింత పెద్దదైంది. మరోవైపు తన కొడుకు మనోజ్‌తో ప్రాణ హానీ ఉందని మంచు మోహన్ బాబు కూడా కేసు పెట్టాడు. మంచు మోహన్ బాబు ఇంటి వద్ద జరుగుతున్న గొడవను కవర్ చేసేందుకు వెళ్లిన మీడియాపై మంచు మోహన్ బాబు దాడి చేశాడు. ఈ ఘటనలో జర్నలిస్ట్ రంజిత్‌కు తీవ్ర గాయాలయ్యాయి. దీంతో జర్నలిస్టులంతా ధర్నాకు దిగారు. పోలీసులు మోహన్ బాబుపై హత్యాయత్నం కేసు నమోదు చేశారు.ఆ తర్వాత మోహన్‌బాబు ముందస్తు బెయిల్ కోసం హైకోర్టు ఆశ్రయించడం%ౌ% ముందస్తు బెయిల్‌ను హైకోర్టు తిరస్కరించడంతో మోహన్‌బాబు కనపడకుండా పోయారు. దీంతో మంచు మోహన్‌బాబు కనపడుటలేదు%ౌ%! అరెస్ట్ భయంతో ఎక్కడికెళ్లారు%ౌ%? ఇప్పుడు ఎక్కడున్నారు%ౌ%? అంటూ రెండ్రోజులుగా రచ్చ రేగింది. దీనిపై మోహన్ బాబు సోషల్ మీడియా వేదికగా స్పందించాడు. ‘నేను ఎక్కడికీ వెళ్లిపోలేదు. నాపై తప్పుడు ప్రచారం చేస్తున్నారు. నా ముందస్తు బెయిల్ తిరస్కరించినట్లు వార్తలు వస్తున్నాయి.. అందులో ఎలాంటి నిజం లేదు. ప్రస్తుతం నేను మా ఇంట్లో వైద్య సంరక్షణలో ఉన్నాను. వాస్తవాలు తెలుసుకోకుండా తప్పుడు రాతలు రాయవద్దని మీడియాను కోరుతున్నా’ అని క్లారిటీ ఇచ్చారు. తాజాగా రంజిత్‌ని కలిసి పరామర్శించాడు.

## లోక్ అదాలత్‌లో 11.56 లక్షల కేసులు పరిష్కారం




రాష్ట్రవ్యాప్తంగా శనివారం నిర్వహించిన జాతీయ అక్ అదాలత్ కు కక్షిదారుల నుంచి అనూహ్య స్పందన లభించింది.ఒక్క రోజులోనే 11,55,993 కేసులు పరిష్కారమయ్యాయి. వీటిలో ప్రి-లిటిగేషన్ కేసులు 5,42,253, వివిధ కేటగిరీల్లోని పెండింగ్ కేసులు 6,13,740 ఉన్నాయి. లబ్ధిదారులకు రూ.161.05 కోట్లు పరిహారం చెల్లింపులకు ఉత్తర్వులు వెలువడ్డాయి. హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అలోక్ అరాధే మార్గదర్శకాల ప్రకారం రాష్ట్రవ్యాప్తంగా అన్ని కోర్టుల్లోను లోక్ అదాలత్ నిర్వహించారు. రాష్ట్ర లీగల్ సర్వీసెస్ అథారిటీ ఎగ్జిక్యూటివ్ చైర్మన్ జస్టిస్ సుజోయ్ పాల్ రాష్ట్రవ్యాప్తంగా లోక్ అదాలత్‌లను పర్యవేక్షించారు. రాష్ట్ర లీగల్ సర్వీసెస్ అథారిటీ సభ్యకార్యదర్శి సీహెచ్.పంచాక్షరి కూడా కేసుల పరిష్కార వివరాలను తెలియజేశారు. రాష్ట్రంలో 337 లోక్ అదాలత్ బెంచ్ ద్వారా కేసుల పరిష్కారం జరిగిందన్నారు. హైకోర్టులో225 కేసుల పరిష్కారం. హైకోర్టు లీగల్ సర్వీసెస్ కమిటీ చైర్మన్ జస్టిస్ అభినంద్ కుమార్ షావిలి ఆధ్వర్యంలో జరిగిన జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమంలో న్యాయమూర్తి జస్టిస్ సూరేపల్లి నందా, విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ జి. శ్రీదేవి పాల్గొన్నారు. హైకోర్టులో 225 కేసులు పరిష్కారం అయ్యాయి., వీటిలో 35 ప్రీ లిటిగేషన్ , 190 పెండింగ్ కేసులున్నాయి. రూ.15.93 కోట్లను 1,100 మంది లబ్ధిదారులకు పంపిణీ చేశారు.

## బీజేపీ అధ్యక్ష పదవి పోటీలో లేను

# కేంద్ర మంత్రి బండిసంజయ్ క్లారిటి




తనపై సోషల్ మీడియాలో వస్తున్న వార్తలపై కేంద్ర మంత్రి, రాష్ట్ర బీజేపీ నేత బండి సంజయ్ స్పందించారు. రాష్ట్ర బీజేపీ అధ్యక్ష పదవీ రేసులో తాను ఉన్నట్లు వస్తున్న వార్తలను కొట్టి పారేశారు.తాను అధ్యక్ష పదవికి పోటీలో ఉన్నట్లు సోషల్ మీడియాలో, మీడియాలో వస్తున్న వార్తలు కేవలం ఊహాగానాలు మాత్రమే అని అన్నారు బండి సంజయ్. “నాకు రాష్ట్ర అధ్యక్ష పదవి కంటే పెద్ద బాధ్యతను అధిష్టానం ఇచ్చింది. ఆ బాధ్యతను నెరవేర్చే క్రమంలో పనిచేస్తున్నాను” అని బండి సంజయ్ అన్నారు. రాష్ట్ర అధ్యక్ష పదవి విషయంలో ఇప్పటివరకు మా పార్టీ పెద్ద ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు..పార్టీ అధ్యక్ష పదవి విషయంలో సమిష్టిగా నిర్ణయం తీసుకుంటారు.. తాను అధ్యక్ష పదవి రేసులో ఉన్నట్లు రాయడం వల్ల నాకు వ్యక్తిగతంతా నష్టం వాటిల్లుతోంది..పార్టీకి కూడా ఇబ్బందులు ఎదురవుతున్నాయి.. దయచేసి ఇలాంటి వార్తలు రాయొద్దని’ బండి సంజయ్ సూచించారు.

మన వార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA
epaper
చదవడానికి QR కోడ్‌ను స్కాన్ చేయండి
http://manavaartha.net
MANA VAARTHA

## వామ్మో చలి పులి పంజా సింగిల్ డిజిట్‌కే

## ఉష్ణోగ్రతలు ఈ జిల్లాల్లో గజగజ



తెలంగాణలో చలి చంపేస్తోంది. రాష్ట్రవ్యాప్తంగా ఉష్ణోగ్రతలు భారీగా పడిపోతున్నాయి. ఆదిలాబాద్ జిల్లాలో ఈ సీజన్‌లోనే అత్యల్ప ఉష్ణోగ్రత నమోదైంది. బేల అనే ప్రాంతంలో 6.2 డిగ్రీల కనిష్ట ఉష్ణోగ్రత రికార్డయింది.ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్‌లో 6.7 డిగ్రీల టెంపరేచర్ చూడొచ్చు. అలాగే నిర్మల్ జిల్లా పెంబిలో 9.3 డిగ్రీలు.. సంగారెడ్డి జిల్లాలో 9.8 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. తెలంగాణలోని అన్ని జిల్లాల్లో 10-17 డిగ్రీల మధ్యనే టెంపరేచర్ రిజిస్టర్ అవుతోంది.మిగతా అన్ని జిల్లాల్లోనూ 10 నుంచి 17 డిగ్రీల మధ్యనే ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. ఇక రాగల మూడు రోజుల పాటు రాష్ట్రంలోని కొన్ని జిల్లాల్లో అక్కడక్కడ ఉదయం వేళల్లో పొగమంచు ఏర్పడే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. రాగల 2 రోజుల్లో కనిష్ఠ ఉష్ణోగ్రతలు సాధారణం కంటే 2 నుంచి 4 డిగ్రీలు మేర పడిపోయే అవకాశం ఉందని తెలిపారు. చలితో ఉదయం 9 గంటలు దాటినప్పటికీ బయటకు రావాలంటేనే జనం జంకుతున్నారు. ఇక ఏజెన్సీ ప్రాంతాలైతే మంచు దుప్పటి కప్పుకున్నాయ్.

## స్తంభంపల్లి సాయిబాబా ఆలయంలో హోమం కార్యక్రమం



**బోయిన్పల్లి డిసెంబర్ 15 ( మన వార్త ప్రతినిధి శ్రీధర్)** రాజన్న సిరిసిల్ల జిల్లా బోయిన్పల్లి మండలం స్తంభంపల్లి సాయిబాబా ఆలయంలో ఆదివారం రోజున శ్రీశ్రీశ్రీ దేవదాస్ స్వామి,చంద్రశేఖర్ రాజయ్య రమేష్, పురోహితుల ఆధ్వర్యంలో దత్త పౌర్ణమి సందర్భంగా ఘనంగా హోమం కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో రావడం జరిగింది.దత్తాత్రేయ స్వామి జయంతి సందర్భంగా ఈ హోమం కార్యక్రమం ప్రతి సంవత్సరం ఘనంగా నిర్వహించబడుతుందని పురోహితులు తెలిపారు. కార్యక్రమానంతరం అన్నదాన కార్యక్రమం కూడా ఏర్పాటు చేశారు.

## గాజుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో 9 వ వార్డు పరిశీలన



**-నిరుపేదలకు అండగా కాంగ్రెస్ పార్టీ నిలుస్తుంది సర్దార్ ఖాన్..**

**గజ్వేల్ డిసెంబర్ 15(మన వార్త ప్రతినిధి జీ మురళి)**

కాంగ్రెస్ నాయకుడు మాజీ వార్డ్ సభ్యుడు, ఇందిరమ్మ కమిటీ సభ్యుడు, గాజుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులతో కలిసి ఆదివారం సిద్ధిపేట జిల్లా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని 9 వ వార్డులో పర్యటించారు ఈ కార్యక్రమంలో గజ్వేల్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్ గజ్వేల్ పట్టణ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి నక్క రాములు గౌడ్, గాజుల శ్రీనివాస్ పాల్గొని వారు మాట్లాడుతూ నిరుపేదలకు అండగా కాంగ్రెస్ పార్టీ నిలుస్తుందని, ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు 6 గ్యారంటీలు దశలవారీగా నెరవేరుస్తుందని ఇల్లు లేని నిరుపేదలకు ప్రజాపాలనలో దరఖాస్తులు పెట్టుకున్న వారికి ఇంటి నిర్మాణం కోసం 5 లక్షల రూపాయలు ప్రభుత్వం అందజేస్తుందని ఇంటింటి సర్వేకు వచ్చిన అధికారులకు లబ్ధిదారులు సహకరించాలని కోరారు, బిఆర్ఎస్ పార్టీ కేవలం మాటలకే పరిమితమైందని కాంగ్రెస్ పార్టీ ప్రజా సంక్షేమ పరిపాలన చేస్తూ అందరి మన్నన పొందుతుందని అన్నారు, ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సబ్బని నరేష్, సాహేద్, గుంటుకు యాదగిరి, అస్గర్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, వార్డ్ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## బాల్య మిత్రుల ఐదవ వార్షికోత్సవ సమ్మేళనం..



**జమ్మికుంట, డిసెంబర్ 15( మన వార్త ప్రతినిధి):**

జమ్మికుంట జడ్పీ ఉన్నత పాఠశాల పదవ తరగతి (1983- 84 బ్యాచ్ ) బాల్యమిత్రుల వార్షిక సమ్మేళనాన్ని ఇల్లందకుంట మండల కేంద్రంలో నిర్వహించారు. పదవ తరగతి చదువుకొని 40 సంవత్సరాలు అవుతున్న శుభ సందర్భంలో కలుసుకున్న బాల్య మిత్రులు ఆటపాటలతో గడిపారు. గత స్మృతులను గుర్తు చేసుకున్నారు.ఐదు సంవత్సరాలలో బాల్య మిత్రుల సేవా సమితి ఆధ్వర్యంలో కరోనా సమయంలో ఆహార పొట్లాల పంపిణీ,ఇల్లంతకుంట రామాలయం బ్రహ్మోత్సవాల సందర్భంగా భక్తులకు మంచి నీటి సౌకర్యాన్ని ఏర్పాటు చేశామని,సామాజిక కార్యక్రమాలను ముమ్ముందు నిర్వహించేందుకు నిర్ణయించుకున్నామని బాల్యమిత్రుల సేవా సమితి సమావేశంలో నిర్ణయించారు. సమ్మేళనంలో నూతన బాల్యమిత్రుల సేవాసమితి కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు . కన్వీనర్ గా ముకిరాల సంపత్ రావు, కోకన్వీనర్ గా మంద వెంకటరెడ్డి, కోశాధికారిగా గుండా సురేందర్,ఆర్గనైజర్ గా బత్తిని సాంబయ్య ,వట్టపల్లి ప్రకాష్ మరియు వాసుదేవరెడ్డి ,గౌరవ సలహాదారుడుగా గుడిమల్ల బలరాం, సహాయ సలహాదారుడుగా రావికంటి అశోక్,ఆర్గనైజర్ గా ఎదులాపురం నరేందర్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

## రేపాక ట్రాక్టర్ యూనియన్ నూతన కార్యవర్గం ఏకగ్రీవ ఎన్నిక



**ఇల్లంతకుంట డిసెంబర్: 15 ( మన వార్త ప్రతినిధి బొంగోని రాజు )**

రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలం రేపాక గ్రామంలో ఆదివారం ట్రాక్టర్ యూనియన్ సంఘం ఆధ్వర్యంలో సభ్యులు అందరూ కలసి నూతన అధ్యక్షులు గా ఏకగ్రీవంగా వాడే లక్ష్మారెడ్డి,ని ఉపాధ్యక్షులుగా రాచకొండ శ్రీనివాస్, ఎన్నుకోవడం జరిగింది.కార్యవర్గ సభ్యులు అధ్యక్షులు తోట గుణవర్ధన్ రెడ్డి,గుర్రం ప్రతాప్ రెడ్డి,బలరాం రెడ్డి,కామల్ల ఒదయ్య,కార్యదర్శి రొండ్ల శ్రీనివాస్ రెడ్డి,కోశాధికారి నూనె శ్రీనివాస్,సభ్యులు రొండ్ల ముత్యంరెడ్డి,కే పర్శరములు,గొర్ల కమలాకర్,కడకుంట్ల రాయమల్లు,ఎంపికైనారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు ఉపాధ్యక్షుడు మాట్లాడుతూ ట్రాక్టర్ యూనియన్ సంఘం కు అందుబాటులో ఉంటామని యూనియన్ బలోపేతానికి కృషి చేస్తామని అన్నారు.ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు యూనియన్ సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు.

## పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం



**గంభీరావుపేట డిసెంబర్ 15 మన వార్త ప్రతినిధి**

1983 84 సంవత్సరం ఎస్ఎస్సి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఈరోజు జడ్పిహెచ్ఎస్ లింగన్నపేట లో జరుపుకోవడం జరిగినది ఇట్టి కార్యక్రమాలకు ఉపాధ్యాయులు డి.నర్సింగరావు, కిషన్ రావు కిషన్ రామస్వామి లింగారావు సత్యభావకర్ రెడ్డి రాంరెడ్డి ఉపాధ్యాయులు పాల్గొన్నారు బూస లక్ష్మణ్ శ్రీనివాస్ రెడ్డి సత్యనారాయ కిషన్ రావ్వు కిష్టారెడ్డి రమేష్ గంగాధర్ లక్ష్మి పద్మ షాదుల్లా 43 మంది విద్యార్థులు మంది ఉపాధ్యాయులు విజయవంతం చేయడం జరిగినది.

## కేదారేశ్వర స్వామిని దర్శించుకొని అన్నదాన సేవలో పాల్గొన్న ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్



**వేములవాడ, డిసెంబర్15 ( మన వార్త ప్రతినిధి దెబ్బట్టి ప్రవీణ్ )**

రాజన్న సిరిసిల్ల జిల్లా,వేములవాడ పట్టణంలోని ఉప్పుగడ్డ వీధిలోని కేదారేశ్వర స్వామివారిని ఆదివారం ప్రభుత్వ విప్,వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ ప్రత్యేక పూజలు నిర్వహించి దర్శించుకున్నారు. అనంతరం కేదారేశ్వరస్వామి సేవా సమితి అధ్వర్యంలో నిర్వహించిన అన్నదాన సేవా కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీ కేదారేశ్వర స్వామివారి కృపా కటాక్షాలు సదా ప్రజలందరిపై ఉండాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో రాజన్న సిరిసిల్ల జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు బుస్స దశరథం, 21 వార్డు కౌన్సిలర్ నరాల శేఖర్,పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు చంద్రగిరి శ్రీనివాస్ గౌడ్,కేదారేశ్వర స్వామి సేవా సమితి సభ్యులు తూప్ కారి శ్రీనివాస్,ముప్పిడి శ్రీధర్,కూరగాయల శేఖర్, పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు సిద్ధంశెట్టి వేణు, దువ్వ శ్రీనివాస్ వొడ్యాల వేణు,దైత సతీష్,బుస్స చందు,బుస్స బుచ్చిబాబు, బుస్స కిరణ్,బుస్స అయ్యప్ప తూప్ కారి సత్తయ్య,కోయల్కార్ మస్తాన్, దురిశేటి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



## స్తంభంపల్లి సాయిబాబా ఆలయంలో ఘనంగా దత్త పౌర్ణమి వేడుకలు....



**బోయిన్పల్లి డిసెంబర్ 15 మన వార్త ప్రతినిధి (శ్రీధర్)**

రాజన్న సిరిసిల్ల జిల్లా బోయిన్పల్లి మండలం స్తంభంపల్లి సాయిబాబా ఆలయంలో ఆదివారం రోజున దత్త పౌర్ణమి జయంతి సందర్భంగా శ్రీశ్రీశ్రీ దేవదాస్ స్వామి ఆధ్వర్యంలో దత్తాత్రేయ స్వామికి ఘనంగా పూజా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ పూజా కార్యక్రమం అనంతరం దత్తాత్రేయ స్వామి జన్మదినాన్ని పురస్కరించుకొని దత్తాత్రేయ స్వామి ఊయాల ఏర్పాటుచేసి దత్తాత్రేయ స్వామి పటం ఆ ఉయ్యాలో పెట్టి నామకరణం చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో రావడం జరిగింది. ఈ కార్యక్రమంలో పులి లక్ష్మీపతి గౌడ్, కమలాకర్ రెడ్డి, రామకృష్ణ గౌడ్, గణేష్ గౌడ్, రాములు, శ్రీనివాస్ గౌడ్, శంకర్ యాదగిరి కరుణాకర్, మరియు ఇతర సభ్యులు పాల్గొన్నారు.

## భవన నిర్మాణ కార్మికుల ఎదుర్కొంటున్నసమస్యలు పరిష్కరించాలి



**-జిల్లా సిఐటియు డిమాండ్.....**

**బోయిన్పల్లి డిసెంబర్ 15 ( మన వార్త ప్రతినిధి శ్రీధర్)**

రాజన్న సిరిసిల్ల జిల్లా బోయిన్పల్లి మండల కేంద్రంలో భవన నిర్మాణ రంగం కార్మికుల ఆధ్వర్యంలో పత్రిక సమావేశం సందర్భంగా భవన నిర్మాణ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం పరిష్కరించాలని జిల్లా సిఐటియు డిమాండ్ చేయడం జరుగుతుంది. అలాగే లేబర్ వెల్ఫర్ బోర్డ్ సైటు పూర్తిస్థాయిలో అందుబాటులోకి తేవాలని విజ్ఞప్తి చేయడం జరుగుతుంది.డిమాండ్లు. ఇప్పుడున్న పెళ్లి స్కీము,30000, రూపాయలను లక్ష రూపాయలకు పెంచాలి. కాన్పు డబ్బులు, 30000, రూపాయల నుంచి లక్ష రూపాయలకు పెంచాలి. భవననిర్మాణ కార్మికుడు సాధారణంగా చనిపోతే ఇచ్చే లక్ష 30 వేల రూపాయలు ఏదైతే ఉందో, అది ఐదు లక్షల రూపాయలకు పెంచాలి. భవన నిర్మాణ కార్మికుడు దురదృష్టవసాతు యాక్సిడెంట్లో చనిపోతే ఇచ్చే ఆరు లక్షల స్కీం ఏదైతే ఉందో, అది పది లక్షలకు పెంచాలి. భవన నిర్మాణ రంగంలో పని చేస్తున్నటువంటి కార్మికులకు ఇండ్లు లేని వారు ఎవరైతే ఉన్నారో వారిని గుర్తించి ఇందిరమ్మ పథకం కింద ఇండ్లు నిర్మించివ్వాలి. భవన నిర్మాణ కార్మికులకు ఆరోగ్య భద్రత కార్డులు అందించాలి.ఈ కార్యక్రమంలో జిల్లా సిఐటియు భవన నిర్మాణ సంఘం సహాయ కార్యదర్శి గురిజాల శ్రీధర్, మరియు భవన నిర్మాణ అధ్యక్షులు ఎడపల్లి బాబు, బొజ్జ శీను, బొడ్డు రాజలింగం, ఎడపల్లి రాజు. మరియు మిగతా కార్మికులుపాల్గొన్నారు.

## గ్రామాలలో బిజెపి జెండా ఎగరవేస్తాం నరేంద్ర మోడీ ఆశయాలను కొనసాగిస్తాం..



**-బిజెపి ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల రాజేందర్...**

**జమ్మికుంట, డిసెంబర్ 15( మన వార్త ప్రతినిధి):**

గ్రామాలలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పథకాలను ప్రజలకు వివరిస్తూ నరేంద్ర మోడీ ఆశయాలకు అనుగుణంగా గ్రామాలలో బిజెపి జెండా ఎగరవేఇస్తామని బిజెపి ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల రాజేందర్ అన్నారు. భారతీయ జనతా పార్టీ జమ్మికుంట మండల శాఖ ఆధ్వర్యంలో అత్యధిక సభ్యత నమోదు చేసి పోలింగ్ బూత్ కమిటీలు నియామకం లో భాగంగా ఆదివారం జమ్మికుంట మండలంలోని మాచనపల్లి మరియు పెద్దంపల్లి గ్రామాలలో బూత్ కమిటీలను ఏకగ్రీవంగా ఎన్నుకోన్నారు.బిజెపి పోలింగ్ బూతు అధ్యక్షులుగా 191-పొలసాని సంపత్ రావు,192-గాండ్ల శ్రీనివాస్ ,193-వీర్ల సాంబమూర్తి,195-కేశిరెడ్డి రాజిరెడ్డిలను మండల ఎన్నికల అధికారి అలుగువెల్లి సమ్మిరెడ్డి, బిజెపి మండల అధ్యక్షులు సంపెల్లి సంపత్ రావు, జమ్మికుంట మాజీ జెడ్పిటిసి శ్రీరామ్ శ్యామ్, ఓబీసీ మోర్చా మండల అధ్యక్షుడు దొంతరవీణ రమేష్ యాదవ్, గూడూరు శ్రీనివాస్ రెడ్డి, పైండ్ల మోహన్ రెడ్డి, వనమాల, బండారి బాలచందర్, పుట్టాల మల్లేష్, బండారి బాలరాజు, బండారి తిరుపతి, వేల్పుల మల్లేష్, బండారి రమేష్, బాల్ రెడ్డి, తిప్పారావు సురేష్, తిరుపతి రెడ్డి, రామ్ రెడ్డి ల సమక్షంలో కమిటీలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆకుల రాజేందర్ మాట్లాడుతూ గ్రామాలలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పథకాలను ప్రజలకు వివరిస్తూ రానున్న స్థానిక సంస్థ ఎన్నికల్లో బిజెపి జెండా ఎగురవేయాలని అందుకు అనుగుణంగా కార్యకర్తలు కష్టపడి పనిచేసి బిజెపి అభ్యర్థుల గెలుపు కృషి చేయాలని అన్నారు.

## కెకెను కలిసిన యువ నాయకులు



**గంభీరావుపేట డిసెంబర్ 15 మన వార్త ప్రతినిధి**

కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు యండి హమీద్ అధ్వర్యంలో నూతనంగా మండల యువజన అధ్యక్షులుగా గంగి స్వామి ఎన్నికైన శుభ సందర్భంలో కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల నియోజకవర్గ ఇంన్చార్జి తెలంగాణ ఉద్యమ నేత పేదల పాలిట పెన్నిధి నియోజకవర్గ అభివృద్ధి దాత శ్రీ, కేకే మహేందర్ రెడ్డి నామాపూర్ గ్రామంలో ఆయన నివాసమున మర్యాదపూర్వకంగా కలిసి వారి ఆశీస్సులు తిసుకొవడం జరిగింది, ఇట్టి కార్యక్రమంలో మండల యూత్ అధ్యక్షులు గంగి స్వామి తో పాటు ఉపాధ్యక్షులు దెశెట్టి రాజశేఖర్ ,లింగన్నపేట గ్రామ శాఖ అధ్యక్షులు కాస శ్రీనివాస్ మరియు కే చంద్రం నరేష్, కే రవి, తాజుద్దీన్ కే బాబు నాగార్జున ఇర్ఫాన్ స్వామి మరియు పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

## సిపిఎం పార్టీ ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షుడు శ్రీకాంత్ తమ్ముడు వివాహ వేడుకల్లో పాల్గొన్న సిపిఎం సిపిఎంఎల్ పార్టీ నాయకులు



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా డిసెంబర్ 15 (మనవార్త ప్రతినిధి)**

సిపిఎం పార్టీ ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షులు శ్రీకాంత్ తమ్ముడు వివాహం కె ఎల్ ఆర్ కాలేజీలో జరిగిన పెళ్లి వేడుకల్లో పాల్గొనినూతన వధూవరులను ఆశీర్వదించిన సిపిఎం రాష్ట్ర నాయకులు కాసానిఐలయ్య మరియు సిపిఎం మండల నాయకులు మరియు మాజీ ఇల్లందు ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య సిపిఐ ఎంఎల్ మండల జిల్లా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

